# మెరుగైన వైద్య సేవలు అందించడానికి సిద్ధం

- అన్ని ఏరియా ఆసుపత్రులలో అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు
- రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి
- డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు
- సిఎంఓ, అన్ని ఏరియాల డివై.సిఎంఓలతో రివ్యూ మీటింగ్



**శామ్, సెప్టెంబర్21(కెరటం ప్రతినిధి)**

ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఐఏఎస్ సుముఖంగా ఉన్నారని, అన్ని ఏరియా ఆసుపత్రులలో అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నాయని, రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు తెలిపారు. సింగరేణి ప్రధాన కార్యలయ కాన్ఫరెన్స్ హాల్ నందు గురువారం సాయంత్రం 4.00 గ.లకు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, సిఎంఓ పి.సుజాతతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల సింగరేణి హాస్పిటల్స్ నందు పని చేసే డివై.సిఎంఓ, ఏసిఎంఓ, ఏరియా వర్క్ షాప్ అధికారులతో ఆసుపత్రులలో గల మెడికల్ పరికరాల నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్, అన్ని ఏరియా ల ఆసుపత్రులు, డిస్పెన్సరిల ఉద్యోగులకు మెరుగైన సేవలను అందించడానికి అన్ని విధాలా సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఐఏఎస్ సుముఖంగా ఉన్నారని, అందులో భాగముగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య పరికరాలను, సిటి-ఎంఆర్ఐ స్కాన్‌ను కూడా సమకూర్చుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే ఆక్సిజన్ ప్లాంట్, సిటి స్కాన్ , ఎక్స్-రే, ఇతర అధునాతన మెడికల్ పరికరాలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఏర్పాటు చేసుకోవటమే కాకుండా ఎప్పటికప్పుడు మెడికల్ పరికరాల పని తీరును కూడా తనికీ చేయాలని, ఏఎంసి, సిఎంసి, అసెట్ రిజిస్టర్లను కూడా ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావుతో పాటు సిఎంఓ పి.సుజాత, జిఎం(ఈ అండ్ ఎం) కమలాకర భూషణ్, జిఎం (ఈ అండ్ ఎం) వర్క్ షాప్స్ అండ్ ఈఎం పి.జే.ఫిట్జార్లడ్, ఏసిఎంఓలు విక్టర్ వందనం, డివై.సిఎంఓలు సునీలా ఏజిఎం(ఈ అండ్ ఎం) కే.వి.రావు, డిజిఎం(ఈ అండ్ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, ఎస్ఈ(ఈ అండ్ ఎం) జి.శ్రీకాంత్, డివై.ఎస్ఈలు ఏ.నరేష్ బాబు, కే.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








## ఉద్యోగులకు చెక్కులు అందజేత

**శామ్, సెప్టెంబర్21(కెరటం ప్రతినిధి)**

సింగరేణి ప్రధాన కార్యాలయం నందు సింగరేణి డైరెక్టర్స్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు 11వ వేజ్ బోర్డు ఎరియర్స్‌లో ఎక్కువ మొత్తం అందుకున్న కార్పొరేట్ పరిధిలోని ఉద్యోగులు వై.పద్మజా రాణి, పి.నాగలక్ష్మి, ఎం.అబ్దుల్ అంజాద్‌లకు చెక్కులను అందజేసి, వారిని గురువారం శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో జిఎం(ఈ అండ్ ఎం) ఎన్.దామోదరరావు, పర్సనల్స్ బి.హనుమంతరావు, కవితా నాయుడు, ఎస్ఓ టు డైరెక్టర్ పిపి జి.నాగేశ్వర రావు, జిఎం ఫైనాన్స్ ఎం.సుబ్బారావు, సిఎంఓ పి.సుజాత, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.విజయ్ భాస్కర్ రెడ్డి, ఐటీ మేనేజర్ వేణుగోపాలరావు, ఎస్ఏపీహెచ్ఆర్ పర్సనల్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వరరావు, ఈఆర్‌పి పిఎం హర ప్రసాద్ , అన్ని డిపార్ట్మెంట్ల జిఎం లు, అన్ని యూనియన్ ల నాయకులు, అధికారులు, పిఆర్‌పి మరియు పేరోల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 2 నుంచి స్వచ్ఛతా కార్యక్రమం

**శామ్, సెప్టెంబర్21(కెరటం ప్రతినిధి)**

భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 02వ తారీఖు నుండి 31వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించబోయే స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఆఫీసుల నందు ఉండే పెండింగ్ ఫైల్స్‌ను తీసివేసి భాగముగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రపరచుకోనే కార్యక్రమ నిర్వహణ కొరకు ఈ నెల 15 నుండి 30 తేదీ వరకు జరిగే పరిసరాల ఎంపిక కార్యక్రమంలో భాగముగా గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు గల రికార్డ్స్ గదులను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్ సంబంధిత రికార్డ్స్ గదుల జనరల్ మేనేజర్లతో కలిసి పరిశీలిం చారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్‌తో పాటు జిఎం(ఐ అండ్ పిఎం) రవి కుమార్, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (ఎఫ్ అండ్ ఏ) ఎం.సుబ్బారావు, జిఎం(పర్సనల్) పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ సిఎస్ఆర్ కవితా నాయుడు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం(ఈ అండ్ ఎం) స్టోర్స్ ఎంజిప్రసాద్, కంపెనీ సెక్రటరీ సునీతా దేవి, డిజిఎం(పర్సనల్) అజయ్ కుమార్, ఎస్ఈ (ఎస్ఎంఎంసి) రామ్ గోపాల్ రెడ్డి, డివై.పిఎం గట్టుస్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

**శామ్, సెప్టెంబర్21(కెరటం ప్రతినిధి)**

ఎన్‌సిడబ్ల్యూఏ 11వ వేజ్ బోర్డు నందు ఎక్కువ మొత్తంలో ఏరియర్స్ తీసుకున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రములను కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ కంపెనీ మొత్తంలో 11వ ఏజ్ బోర్డు ఏరియాల్సును వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలను జమ చేయడం జరిగిందని, అందులో భాగంగా కొత్తగూడెం ఏరియా నుండి ఎక్కువ మొత్తంలో ఏరియాలను పొందిన ముగ్గురు కార్మికులకు ప్రశంస పత్రములను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏజీఎం (ఫైనాన్స్) కే సుమలత, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పర్సనల్ మేనేజర్ డి కిరణ్ బాబు, బి.శివ కేశవరావు, సీనియర్ పిఓలు కే.దేవదాస్, జి.సంఘమిత్ర, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, యూనియన్ ప్రతినిధులు వై.ఆంజనేయులు, ఎం.రవికుమార్ మరియు జిఎం కార్యాలయంలో పనిచేయు సిబ్బంది, ఇతర సభ్యులు పాల్గొన్నారు.